

తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

నిజామాబాద్

శనివారం 09 మార్చి 2024 పేజీలు 8



ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక

జర్నలిస్టులు కావలెను

మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...

ఎవరికి కొమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.

- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటీ, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.

www.prajajyothinews.com www.epaperprajajyothinews.com

సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా, సెల్: 9059330305


# ఆదుకునే వారెవరు?




## 60 కోట్ల భూమిని కొల్లగొట్టే కుట్రలు

## దిక్కుతోచని స్థితిలో బాధితులు

## ప్రభుత్వ పెద్దలపైనే ఆశలు

(నిజామాబాద్ ప్రతినిధి - ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్)

**నిజామాబాద్ లో రియల్ దందా అనమాకుల మెడకు ఉచ్చు బింగించెలా తయారు అవుతుంది. ఇందులో అన్ని విధాలుగా ఎదిగిన వారే అనమాకులకి ఎగనామం పెట్టే పనిలో పడుతున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా మారి వారి అవసరాలను తీర్చి తమ పని చేసుకుపోతున్నాడు. నిన్నటి వరకు బి అర్ ఎస్ ఎమ్మెల్యేలతో చెట్టాపట్టాల్ వేసుకొని తమ పనులను దిద్దుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ నేతల పంచన చేరి 16 ఎకరాలలో స్థలాలు కొనుగోలు చేసిన వారికి నెత్తిన కుచ్చు టోపీ పెట్టే పనిలో పడ్డారు. అయితే రాజకీయాలలో అవినీతి మచ్చలేని ఓ ఎమ్మెల్యేను ఇరికించే పనిలో పడ్డారు సదరు రియల్ వాపారులు. ఇంతకు ఏం జరుగుతుందో చూద్దాం.**

### ఏం జరిగింది..

నిజామాబాద్ నగరంలోని మాధవ నగర్ బైపాస్ రోడ్డులో పాంగ్ర (బి), బర్ధీపూర్ శివారులో 16.20 ఎకరాల భూమిని పట్టేధారుల నుంచి కొనుగోలు చేసిన జే జే డెవలపర్స్ గత 4 ఏళ్ల క్రితం సుమారు 70 మంది అమాయకుల కు ప్లాట్ల రూపంలో విక్రయించి రూ .10 కోట్ల రూ.లు వసూలు చేసారు.రెండేళ్ల తర్వాత పట్టేదారులకు పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించాల్సి ఉండగా, ఫైనాన్సియర్స్ ను ఆశ్రయించారు. వారి వద్ద నుంచి రూ .14 కోట్లు వడ్డీకి తీసుకొని పట్టేధారుల నుంచి నేరుగా ఫైనాన్షియర్స్ పేరిట మొత్తం భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు.వారికంటే రెండేళ్ల ముందుగా రూ.10 కోట్లు చెల్లించిన అమాయకులను అగ్రిమెంట్లతో సరిపెట్టి మొండి చెయ్యి చూపారు. పైసా,పైసా కూడబెట్టి ప్లాట్లు కొనుగోలు చేసిన వారిని ప్రస్తుతం ఫైనాన్సియర్స్ ఆ భూమిలో అడుగు పెట్టనివ్వకుండా ఫెన్సింగ్ చేసి గేటు

# లొంక రామలింగేశ్వరా క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**సిరికొండ ప్రజాజ్యోతి మార్చి 8:** సిరికొండ మండల కేంద్రం లో గల శ్రీ శ్రీ శ్రీ లొంక రామలింగేశ్వరా మహాక్షేత్రానికి రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ జరిగిన అభిషేకం కళ్యాణం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఓలంపిక్ జిల్లా అధ్యక్షులు. గడీల రాములు మండల అధ్యక్షులు బకారం రవి, అవుల సతీష్, మోతె నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే భవిష్యత్తు తరాలకు బంగారు బాట

## ఉన్నత చదువులకు పెద్ద పీట

## మాజీమంత్రి,శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి




**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 08 :** ఉన్నత విద్యను అభ్యసిస్తేనే, విద్య తోనే భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేయవచ్చని మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు. శు క్రవారం రెంజల్ మండలంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో టెలికాన్ఫరెన్స్లో ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... భవిష్యత్తు తరాలను బంగారు బాటలుగా వేసుకోవాలంటే విద్యతోనే

# పండుగ పూట విషాదం

## శ్రీరాంసాగర్ జాలాశయంలో ముగ్గురు యువకుల గల్లంతు

## శివరాత్రి పండగ కు వచ్చి శవాలయి తేలారు.

## మృత్తులంతా జక్రాన్ పల్లి మండలం గన్య గ్రామనికి చెందిన వారు

## ధైర్యసాహసాలతో గాలించిన బాల్కొండ ఎస్సై గోపి



# ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం



మాక్లూర్,(ప్రజాజ్యోతి,మార్చి 08

మాక్లూర్ మండల కేంద్రంలో మహ శివరాత్రిని పురస్కరించుకొని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో ఘనంగా విరభ్రమేంద్ర స్వామి జాతర నిర్వహించారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకలు చేశారు.అంగరంగా వైభవంగా స్వామి వారి కల్యాణ మహోత్సవం జరిగింది. అనంతరం యజ్ఞ,హోమాది కార్యక్రమలు నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ సభ్యులు యజ్ఞది కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంకాల సమయంలో స్వామి వారి ఊరేగింపు జరిగింది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం 7:00 గంటలకు జారిగే అన్నదాన కార్యక్రమంలో భక్తులు అందరు పాల్గొనగలరని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నరేందర్,ఊరడీ నరేష్,గంగా ప్రసాద్,మేకల లక్ష్మి నారాయణ,ఇటుకల నరేష్,మల్లేష్ గౌడ్,కల్లెడ అనిల్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పడి లేచిన మర్రిచెట్టు పై సీడీ ఆవిష్కరణ



ముప్కాల్ : పడి లేచిన మర్రిచెట్టు దేవస్థానం పై సీడిని ఆవిష్కరించడం జరిగింది. గ్రామం లోని ప్రజా ప్రతినిధులు, గ్రామాభివృద్ధి కమిటీ అంతా కలిసి ఆవిష్కరణ చేసారు. ఈ పాటను ఓటర్ కార్ రమేష్ మిత్ర బృంద%శీ% ఆధ్వర్యంలో చిత్రికరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎంపిపి సామ పద్మ వెంకట్ రెడ్డి, ఎంపిటిసి నాయకుడు పద్మ, బిఆర్ యస్ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్, విడిసి అధ్యక్షులు కె.లింగం,నర్సింగ్ దాస్, విజయ్, టి. సాయన్న, రమేష్, రామరాజు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణంతో మారుమోగిన శివాలయాలు

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 08 :



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలోని శివాలయాలలో శివనామస్మరణంతో మారిమోగాయి. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుండి భక్తులు శివాలయాలకు భారీ ఎత్తున తరలివెల్లి అభిషేకాలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.పరమేశ్వరుడికి మాఘమాసంలో వచ్చే శివరాత్రి రోజున లింగోద్భవ జరగడంతో శివరాత్రిని ఘనంగా నిర్వహిస్తారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలను చేపడుతూ, జాగరణ చేసేందుకు ఆలయాల వద్ద భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతి పండ్ల పంపిణీ కార్యక్రమాలను కూడా ఏర్పాట్లను చేపట్టారు. ఉపవాస దీక్షను పురస్కరించుకొని తర్వాత మరుసటి రోజు ఆలయాల వద్ద అన్న ప్రసాదన్న కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు.

# ఆదుకునే వారెవరు?

(మొదటి పేజీ తరువాయి..)

బిగించారు.ఆ భూమి వద్దకు వెళ్తే బెదిరింపులకు పాల్పడుతూ భయాందోళనకు గురిచేస్తున్నారు.దిక్కుతోచని స్థితిలో పడ్డ అమాయక బాధితులు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ భూ బాగోతం ప్రస్తుతం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది.డబ్బున్న బడా బాబులు క్రాస్ రిజిస్ట్రేషన్ చేసి పేద,మధ్య తరగతి జనాన్ని మోసం చేసి కోట్లల్లో కూడ బెట్టుకునే ప్రయత్నాలు వేగవంతం చేశారు.

## ధికార పార్టీ నేతల వద్దకు చేరిన పంచాయతీ

జే జే డెవలపర్స్ తీసుకున్న రూ.14 కోట్ల రూపాయలు ఫైనాన్సియర్స్ కు తిరిగి ఇవ్వకపోగా, వారితో చేయి కలిపి ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి కుచ్చులోపి పెడుతున్నారు. ఈ వ్యవహారంపై ఇంటలిజెన్స్ అధికారులను ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. దీంతో హడలెత్తి పోయిన ఫైనాన్సియర్స్ రాజకీయ బలాన్ని ప్రయోగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గడిచిన ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు కోట్లలో ఫండింగ్ ఇచ్చిన ఈ రియల్ వ్యాపారులు, ప్రస్తుతం అధికార పార్టీ నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఈ వివాదంలోకి ఇటీవల తలదూర్చిన ఓ ప్రముఖ రింగ్ మాస్టర్ డైరెక్షన్లో వారు పావులు కదుపుతున్నారు. అధికార పార్టీకి చెందిన ఆర్మూర్ నేత వద్దకు వెళ్లి తమకు సహకరించాలని కోరగా, ఈ వివాదంలో తాను తలదూర్చ బోనని సుతి మెత్తగా చెప్పినట్లు తెలిసింది. దీంతో ప్రస్తుతం జిల్లాకు పెద్ద దిక్కుగా మారిన సీనియర్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దగ్గరకు వెళ్ళినట్లు తెలిసింది. అయితే సదరు నేత ఏం చెప్పారో కానీ విషయం బయటకు రాలేదు. దీంతో బాధితులు సైతం సదరు సీనియర్ ఎమ్మెల్యేకు మొర పెట్టుకునేందుకు సన్నద్ధం చేసుకుంటున్నారు. మరి ఆ కీలక నేత బాధితులకు న్యాయం చేస్తారో లేక బడా వ్యాపారుల వైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.

## ఫైనాన్షియర్ల వింత వాదన

ఈ భూమి కొనుగోలు చేసేందుకు జే జే డెవలపర్స్ కు రెండేళ్ల క్రితం రూ.14 కోట్లు వడ్డీకి ఇచ్చిన ఫైనాన్షియర్లు ప్రస్తుతం అసలు,వడ్డీ కలిపి రూ.33 కోట్లు చెల్లించాలని పట్టుబడుతున్నట్లు తెలిసింది. దీంతో చేసేదేమీ లేక ఆ డెవలపర్స్ వారికి సరెండర్ కావాల్సి వచ్చింది. అయితే నాలుగేళ్ల క్రితం ప్లాట్లు కొనుగోలు చేసి రూ.10 కోట్లు చెల్లించిన అమాయకులైన బాధితుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఫైనాన్సియర్స్ మాదిరిగా బాధితులు ఆలోచిస్తే రూ.10 కోట్లకు అసలు, వడ్డీతో కలిపి నాలుగేళ్లకు రూ.45 కోట్ల రూపాయలకు పైగా జేజే డెవలపర్స్ చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఆచరణలో అసాధ్యంగా చెప్పుకోవచ్చు.అప్పు ఇచ్చిన ఫైనాన్షియర్లు మాత్రం వితండ వాదన చేస్తూ చట్టంలోని లొసుగులను తమకు అనుకూలంగా మలచుకొని అమాయకులైన బాధితుల ఉసురు తీస్తున్నారు. ఈ తరహా వైట్ కలర్ నేరాలను ప్రభుత్వం అదుపు చేయకపోతే అమాయక జనం మోసపోక తప్పని పరిస్థితి ఎదురయ్యేలా ఉంది.

# విద్యతోనే భవిష్యత్తు తరాలకు బంగారు బాట

(మొదటి పేజీ తరువాయి..)

సాధ్యమవుతుందని, విద్య ఉంటే భవిష్యత్ తరాల్లో ఏదో ఒక రంగంలో స్థిరపడవచ్చని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులకు మంచి నాణ్యత మైనటువంటి విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. రాబోయే పరీక్షల్లో విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షల రాసి మంచి ఫలితాలను సాధించి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. పాఠశాలలో మరియు కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెను ప్రకారం భోజనాన్ని అందించాలని ఎమ్మెల్యే అన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో లేకుంటే ఉన్నత అధికారులకు నివేదికను అందిస్తే ప్రభుత్వం ద్వారా



సమకూర్చుతామని అన్నారు. పాఠశాల భవనంలో ఆవరణలో కాంట్రాక్టర్ పూర్తిస్థాయిలో పనులను చేపట్టాలని నిర్లక్ష్యంగా ఉన్నట్లయితే చర్యలు తప్పు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు, ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్ బిన్ హుందన్, వైస్ చైర్మన్ రజిత, జెడ్పిటిసి మేక విజయ, ఆర్ సి ఓ బషీర్, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ సర్పంచులు జావిద్, సాయ రెడ్డి, రమేష్, జిల్లా, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్ ఎల్ రాజు, మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్, మండల కాంగ్రెస్ నాయకులు అంతిరెడ్డి రాజిరెడ్డి, మైపాల్ రెడ్డి, సాయ రెడ్డి, సాయిబాబా గౌడ్, లచ్చవార్ నితిన్, గయాసోద్దీన్, గంగ కృష్ణ, మోహన్, రాములు, శ్రీనివాస్ గౌడ్, సాయిలు, నరసయ్య, లింగన్న, రవి, పోచయ్య, కృష్ణ, రాకేష్, కిరణ్, సల్మాన్, శ్రీనివాస్, పురుకాన్, అజ్మత్, బాబు నాయక్, సద్దాం, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పండగ పూట విషాదం

(మొదటి పేజీ తరువాయి..)

ముప్కాల్ ప్రజాజ్యోతి మార్చి 8:

పండగ పూట విషాదం చోటు చేసుకుంది. బాల్కొండ నియోజకవర్గం లో మరో ఘటన చోటు చేసుకుని అందరిని బాధ లో మునిగేలా చేసింది.ముప్కాల్ మండలం లోని లక్ష్మి కాలువ లో హెడ్ రెగ్యులేటర్ వద్ద ప్రాజెక్టులో ముగ్గురు యువకుల పడి గల్లంతైనారు. స్థానికులు, అధికారులు గల్లంతయినా వారిని గాలించి బయటకు తీశారు. మృతి చెందిన వారు జక్రాన్ పల్లి మండలం గన్య తండాకు చెందిన వారు.గ్రామంలో ఒక్కసారి గా ముగ్గురు యువకులు చనిపోవడంతో అంతా విశాదచాయాలు నెల కొన్నాయి.మృతులు సాయి నాథ్, లోకేష్, మున్నా లుగా గుర్తించారు.సంఘటన స్థలానికి చేరుకున్న ఆర్మూర్ ఏసిపి జశ్వేశ్వర్ రెడ్డి బృందం అక్కడే ఉండి మృతులను తీయించి వెంటనే పోస్ట్ మార్టం నిర్వహించడానికి ఆర్మూర్ ప్రభుత్వ దావకానకు తరలించారు.

**అసలేం జరిగింది :**

జక్రాన్ పల్లి మండలం గన్య తండాకి చెందిన దాదాపు వందమంది కుటుంబ సభ్యులు అంతా కలిసి శ్రీరాంసాగర్ కి శివరాత్రి పర్వదినాన ప్రతి ఒక్కరు స్నానం ఆచరించి భక్తి ప్రపత్తులతో శివుణ్ణి ఆరాధిస్తారు. ముగ్గురు యువకులు కూడా ప్రాజెక్టు కు స్నానం ఆచరించాలని ఉద్దేశం తో లక్ష్మి కాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద కు వచ్చారు. ఆరుగురు యువకులు కారులో వచ్చి ముగ్గురు యువకులు స్నానం ఆచరించి పక్కన ఉంటే మరో ముగ్గురు మరొక్కసారి స్నానం చేస్తామని లక్ష్మి కాలువ ముందర ప్రాజెక్టులో దుమికారని వారన్నారు.

## ధైర్య సాహసం తో గాలించిన ఎస్సై :

గాలింపు చర్యలు ప్రారంభించిన అధికారులు గజ ఈతాగాళ్ల కోసం చర వాణి ద్వారా ఫోన్ చేశారు. అనుకున్నంత మంది ఈత గాళ్ళ రాకపోవడం తో బాల్కొండ మండలనికీ చెందిన ఎస్సై గోపి ధైర్యం తో ఒక అడుగు ముందర వేసి నీటిలో దుమికి గాలింపు చర్యలు చేపట్టారు. ఘటన ప్రదేశంలో ప్రతి ఒక్కరు ఎస్సై ధైర్యసాహసాలకు మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమం లో సిఐ ఎస్సై భాస్కర చారి, ఎస్సై గోపి, డిప్యుటీ తహసీల్దార్ శ్రీకాంత్, అగ్నిమాపక అధికారులు, పోలీస్ శాఖ, ప్రాజెక్టు డిఈ,ఏఈ, తదితరులు మృతుల వేటలో కష్ట పడ్డారు.

# శివోహం .....శివోహం ..

## వైభవోపేతంగా శివరాత్రోత్సవాలు ..

నవీపేట ,ప్రజాజ్యోతి , మార్చ్ -8 .



నవీపేట మండలంలో శివాలయాలన్నీ భక్తజనావళి శివనామ స్మరణంతో మార్మోగాయి . ఆలయాలన్నీ విద్యుద్దీపాల , పుష్పాల అలంకరణ తో శోభాయమానంగా తీర్చిదిద్దారు . మండల కేంద్రంలోని శివలింగ సహిత భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆద్వర్యంలో ఉత్సవాలను ఘణంగా నిర్వహించారు . ప్రత్యేక పూజలు ,య్జ కార్యక్రమాలు జరిపారు . గ్రామ శివారులోని లింగమయ్య గుట్టపై స్వయంభూగా వెలసిన శివాలయంలో సిద్దేశ్వర మహారాజు ,ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో జరిపిన కార్యక్రమాలకు వందలాది మంది భక్తులు హాజరయినారు . జన్నెపల్లి లోని చారిత్రాత్మక పురాతన శివాలయంలో వేలాది మంది హాజరయినారు . నాళేశ్వర్ లోని శ్రీ రాజరాజేశ్వర పురాతన ఆలయంలో వైభవోపేతంగా ఉత్సవాలు జరపగా పరిసర గ్రామాల నుండి వేలల్లో భక్తులు సందర్శించారు . వేములవాడ తరహాలో ఇక్కడ కోడె మొక్కులు తీర్చుకోవడం పరిపాటి ..పురాతన ఆలయాలకు నిలయమైన బినోల శివాలయం ,శివ పంచాక్షరీ వృక్షం వద్ద శివరాత్రోత్సవాలు నిర్వహించారు . అన్ని ఆలయాల్లోనూ శనివారం భక్తుల ఉపవాస దీక్షల విరమణకై అన్నదాన కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు . అలాగే విఠలేశ్వర ఆలయం ,కోస్లీ రాజరాజేశ్వర ఆలయం ,యంచ స్పటిక లింగ ఆలయాల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు ..

## ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు తప్పక అందజేస్తాను

**రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**



మండల కేంద్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలో గల దట్టమైన అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పర్వత వర్ధిని సహిత లొంక రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సందర్శించారు ముందుగా స్వామివారి కళ్యాణ మహోత్సవానికి పుస్తె మట్టెలు పట్టు వస్త్రాలను సమర్పించారు దేవాలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తప్పక నిధులు సమకూరుస్తానని అదేవిధంగా మండల కేంద్రంలో గల లొంక రామ లింగేశ్వర స్వామి ఉప ఆలయంలో సిసి రోడ్డు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి మండల అధ్యక్షులు బాకారం రవి నాయకులు ఎర్రన్న కుందేళ్ళ శ్రీనివాస్ రమేష్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఉమ్మాజీ నరేష్ రెడ్డి బాకారం సంతోష్ దువ్వూరి లింగారెడ్డి మండల కేంద్రానికి చెందిన గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బాదల సంతోష్ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ప్రధాన అర్చకులు దండాల నాగరాజ్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్బంగా సత్యశోధక్ చిన్నారుల వినూత్న శుభాకాంక్షలు


**సిరికొండ, మార్చ్ 08 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు "హ్యాపి ఉమెన్స్ డే" ఆంగ్ల అక్షర ఆకారంలో కూర్చొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయనైనది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ.... సృష్టి పరిణామంలో మహిళల పాత్ర కీలకమైనదని, సమాజ వికాసంలో స్త్రీ సాధికారిత గణనీయంగా ఉంటే కుటుంబ స్థితిగతులు ఉన్నతంగా ఉంటాయని, మనిషిని మనిషిగా చూడాలని అసమానతలు లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. మారుతున్న నవీన సమాజపు పరిణామాలను సమీకరించుకుంటూ కుటుంబ విలువలు మానవ జీవన సామర్థ్యాలు పెంపొందించే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. మహిళల పట్ల గౌరవం, మహిళల హక్కులను ప్రాముఖ్యతను కాపాడడం, మనందరి బాధ్యతని, మహిళల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొననైనది.




## తెలంగాణ స్టేట్ పొలిటికల్ చైర్మన్ ఐ వి ఎఫ్ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మా శెట్టి ఆదిత్య గుప్తా బిజెపి పార్టీలో చేరిక.

**కోటగిరి, మార్చ్ 6, ప్రజా జ్యోతి,**



తెలంగాణ స్టేట్ పొలిటికల్ కమిటీ చైర్మన్ ఐ వి ఎఫ్ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మశెట్టి ఆదిత్య బిజెపి పార్టీలో బుధవారం చేరినట్లు ఆయన పత్రిక ముఖంగా తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో తనకు ఇలాంటి గౌరవం దక్కలేదని భారత ప్రధాని అయినటువంటి నరేంద్ర మోడీ సభకు వెళ్లడం జరిగింది, ఈ కార్యక్రమం మొత్తం అయిన తర్వాత మన గౌరవనీయులు జహీరాబాద్ ఎంపీ బీ. బీ. పాటిల్ వారి సమక్షంలో కామారెడ్డి బిజెపి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణరెడ్డి వారి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో బుధవారం చేరడం జరిగింది. మన నరేంద్ర మోదీ నేతృత్వంలో పనిచేయాలని కోరికతో మన భారత దేశాన్ని ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి వారు తీసుకెళ్తున్నారు కాబట్టి ఈ దేశం కోసం ధర్మం కోసం పనిచేయాలని ఉద్దేశంతో నేను భారతీయ జనతా పార్టీలో నిన్న చేరడం జరిగింది. మీ అందరికీ తెలిసినటువంటి విషయమే గతంలో నేను10 సంవత్సరాల క్రితం మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయినటు వంటి కేసిఆర్ గారి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.. మరియు మొన్న బి ఆర్ ఎస్ పార్టీ అయిన తర్వాత కేసిఆర్ గారికి సన్నిహితంగా ఉంటూ మహారాష్ట్రకు సంబంధించినటువంటి పర్సనల్ టీంలో పని చేసినటువంటి విషయం మీ అందరికీ తెలిసిందే., కానీ కొన్ని సందర్భాల్లో నాకు ఈ పార్టీలో ఉండడం ఇష్టం లేక నేను భారతీయ జనతా పార్టీలో మనస్ఫూర్తిగా, సంతోషంగా నేను చేరడం జరిగింది. నాకు వేరే పార్టీలు ఆహ్వానం పలికిన కానీ నాకు భారతీయ జనతా పార్టీకి ఫస్ట్ క్రియాటి ఇవ్వాలనిపించింది కాబట్టి భారతీయ జనతా పార్టీకి సంబంధించినటువంటి పెద్దలు ఆహ్వానించడంతో మనస్ఫూర్తిగా ఇష్టపడి భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది నా అక్కలు చెల్లెలు, అన్నలు తమ్ముళ్లు నా ఆత్మీయులు ,నా బంధుమిత్రులు. మీరు నన్ను ప్రజలు ఆశీర్వదిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## ఇందిరమ్మ రాజ్యంతోనే మహిళల అభివృద్ధి సాధ్యం...

**రుద్రూర్, మార్చ్ 8 (ప్రజా జ్యోతి) :**

ఇందిరమ్మ రాజ్యంతోనే మహిళల అభివృద్ధి సాధ్యమని గ్రామ మహిళలు అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ గారి సూచన మేరకు గ్రామ అధ్యక్షుడు దత్తు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలను శాలువాతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కొరకు చేపడుతున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంతోనే మహిళల అభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళా లోకమంతా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట ఉండి తోడ్పాటు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, నిజామాబాద్ జిల్లా ఓబీసీ సెల్ కార్యదర్శి పట్ల సురేష్ , చిక్కడపల్లి గ్రామ అధ్యక్షుడు దువ్వ రవి, భూమన్న, సుదర్శన్ గౌడ్, శ్రావణ్, కృష్ణ , కుర్మాజిసాయిలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**సిరికొండ మార్చ్ 8 ప్రజా జ్యోతి శ్రీనివాస్**

మండలంలోని పలు శివాలయాలలో మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలో గల పర్వత వర్ధిని లొంక రామలింగేశ్వర స్వామి ఆలయం చిన్న వాల్గోట్ గ్రామంలో గల రామలింగేశ్వర స్వామి ఆలయం రంగురంగుల కాంతులతో శోభాయమానంగా అలంకరించారు శుక్రవారం యజ్ఞం పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయని శనివారం నిశి పూజ అన్నపూజ అన్న సత్రం తీర్థప్రసాదాలు అందజేయబడతాయని ఆయా ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు తెలియజేశారు

## సిసి రోడ్డు, డ్రైనేజీ పనుల పరిశీలన....

**రుద్రూర్, మార్చ్ 8 (ప్రజా జ్యోతి) :**

రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధుల కేటాయింపులో భాగంగా సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నారు. ఈ పనులను శుక్రవారం మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. పనులు నాణ్యతతో శరవేగంగా జరుగుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, దువ్వ రవి, సుదర్శన్ గౌడ్, సురేష్, కృష్ణ , దత్తు కుర్మాజీ సాయిలు, శ్రావణ్, భూమన్న తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

## మహిళలపై జరుగుతున్న అన్ని రకాల దాడులను ప్రతిఘటిద్దాం

## పిఓడబ్లు ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు పి. రమ పిలుపు




సిరికొండ, మార్చ్ 08 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్

అంతర్జాతీయ మహిళా పోరాట దినం స్ఫూర్తితో దేశంలో మోడీ అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని,మహిళలపై జరుగుతున్న అన్ని రకాల దాడులను ప్రతిఘటిద్దాం అని ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్లు) ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు పి. రమ పిలుపునిచ్చారు. శుక్రవారం సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) రావుట్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకురాలు బి. మానస అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన సభలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్లు) ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు పి. రమ మాట్లాడుతూ... మహిళ హక్కుల కోసం, అంతర్జాతీయ శ్రామిక మహిళ హక్కుల పోరాట దినంను స్ఫూర్తిగా తీసుకొని శ్రామిక మహిళలందరూ పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.నేటి సమాజంలో అన్ని వర్గాల స్త్రీల పట్ల ఇంట, బయట తీవ్ర వివక్షత,పురుష దురహంకార దాడులు కొనసాగుతూ పురుషాధిపత్యం రాజ్య మేలుతున్నది అని, భారతదేశంతో సహా అన్ని దేశాలలో మతాలకు అతీతంగా ఇంటి లోపల ,ఇంటి బయట ఫ్యాక్టరీలలో, ఆఫీసులో, రైళ్లలో, బస్సులలో, రోడ్డు పైన స్త్రీని ఒక వ్యాపార వస్తువుగా, పెట్టుబడిదారి వ్యవస్థ సమాజం పరిగణిస్తున్నదని ఆమె అన్నారు .దేశంలో పేద, దళిత ఆదివాసి మైనార్టీ,స్త్రీలపై దోపిడీ, అణిచివేత లైంగిక ,దాడులు , వరకట్న దురాచారాలు, ప్రేమ పేరుతో జరిగే దాడులు ,దౌర్జన్యాలు రోజు రోజు పెరిగి పోతున్నాయన్నారు. అన్నీరకాల హింసలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. దోపిడీ అణిచివేతల మూలాలు వ్యక్తిగత ఆస్తి మరియు పితృస్వామ్య వ్యవస్థ ఏర్పడడం లోనే ఉన్నాయని, సనాతన ధర్మం పేరుతో మళ్ళీ వంచనకు గురిచేస్తున్నారు అన్నారు. మహిళాలను మరింత అణిచివేతకు, దోపిడీకి గురిచేయ్యడానికి మతోన్మాదులు కుట్రచేస్తున్నారు.

అందుకే స్త్రీ హక్కుల ఉద్యమం ,పితృస్వామ్యం రద్దు ,మరియు వ్యక్తిగత ఆస్తిరద్దు అనే జంట లక్ష్యాలను కలిగి ఉండి ఉద్యమాలను నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

వివిధ రంగాలలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు భద్రతకై సమానత్వం కై మనువాదాన్ని,మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ బలోపేతం చేస్తు, కార్మిక రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పి ఓ డబ్లు ఈ సందర్భంగా పిలుపునిస్తోందని ఆమె పేర్కొన్నారు.మహిళలు హక్కుల కోసం పోరాటం చేయడం తప్ప మరోమార్గం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్. రమేష్, డివిజన్ నాయకులు ఆర్. దామోదర్,పిఓడబ్లు గ్రామ నాయకులు ఈ. జమున, ఈ.స్వరూప, బి. మౌనిక, బి. మాధురి, జి. కవిత మరియు ప్రగతిశీల మహిళా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మహాశివరాత్రి వేడుకలు.....





**రుద్రూర్, మార్చ్ 8 (ప్రజా జ్యోతి) :**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని శివాలయాలల్లో మహాశివరాత్రి వేడుకలను శుక్రవారం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. రుద్రూర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయం, శ్రీ భక్త మార్కండేయ ఆలయం, శ్రీ వీరభద్ర స్వామి ఆలయంతో పాటు సులేమాన్ నగర్ గ్రామంలోని శ్రీ స్వయంభు బసవేశ్వర ఆలయంలో మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఆలయంలో రాత్రి 12 గంటల సమయంలో శివపార్వతుల కల్యాణ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి నారోజీ గంగారం, శ్రీ వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ వెంకన్న, ఆలయ పూజారులు శివ అప్పు, రాజేశ్వర్ అప్పు, పరమేష్ మహారాజ్, భక్తులు, మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలే ఈ సృష్టికి మూలం

మహిళలు ఆర్థిక సామాజిక, అభివృద్ధి సాధించాలంటే విద్య కీలకం

మహిళ సాధికారతకు స్ఫూర్తి

నేటి సమాజంలో మహిళలంతా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మహిళలు అన్ని రంగాల్లోనూ అగ్రమామిగా నిలవాలే

గ్యాస్ సిలిండర్ పై వంద రూపాయలు తగ్గించడం హర్షనీయం.

**నసురుల్లాబాద్: మార్చి 8, ప్రజా జ్యోతి.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు తెలిపారు, ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద అందించే సిలిండర్ల యొక్క సబ్సిడీని పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ఈ నిర్ణయం వలన దేశంలో 10 కోట్ల 27 లక్షల ఉజ్వల గ్యాస్ కలెక్షన్లకు సంవత్సరానికి 12 సిలిండర్ల చొప్పున ప్రతి సిలిండర్ కి 300 రూపాయల చొప్పున సబ్సిడీని కొనసాగిస్తూ సంవత్సరం పాటు నిర్ణయం తీసుకోవడం జరిగింది, దీని వలన ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ సిలిండర్లు కేవలం 655రూపాయలకే లభిస్తాయి ఈ పథకానికి 12 వేల కోట్లు కేటాయించడం జరిగింది, అదేవిధంగా జనరల్ కలెక్షన్ సిలిండర్లు కూడా వంద రూపాయల ధరను తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ఈ నిర్ణయం పట్ల యావత్ మహిళా లోకం సంతోషం వ్యక్తం చేస్తున్నది భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మద్దతుగా ఉంటామని మహిళా లోకం తెలియజేస్తుంది, మహిళా సాధికారిత, ఆర్థిక ఆర్థిక స్వలంబన కొరకుఈ నిర్ణయం తీసుకున్నారు అని తెలిపారు.

# కోటగిరి శ్రీ రామలింగ శివాలయం వద్ద ప్రత్యేక పూజలు.





**కోటగిరి, మార్చి 8, ప్రజా జ్యోతి,**

కోటగిరి మండల కేంద్రము నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ రామలింగ శివాలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కోటగిరి నుండి రాంపూర్ వెళ్లే దారిలో పంట పైరు మధ్యలో ఉన్న శివాలయాన్ని వందల సంవత్సరాల నుంచి ఈ శివాలయం వెలిసి ఉన్నదని పెద్దలు తెలిపారు ఇక్కడ నందీశ్వరుడు ఏకశిలా రూపంలో ఆరడుగుల ఎత్తులో కొలువై ఉన్నాడు ఈ శివ నందీశ్వరులు నలదమయంతుల చరిత్ర కాలం నుండి కలిసి ఉన్నాయని ప్రత్యేక కథనాలు చెప్తున్నాయి శివరాత్రి సందర్భంగా కోటగిరి నుంచి భక్తులు వచ్చి పంచామృతాలతో అభిషేకం చేసి గంధం విభూతి పూలు పుష్పాలుతో నూతన వస్త్రాలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో శివయ్యను కొలిచారు భక్తులందరూ ఉపవాస దీక్షతో గ్రామంలో ఉన్న శివాలయాలు కిటకిటలాడుతున్నాయి శ్రీ రామలింగ శివాలయం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారని కమిటీ సభ్యులు తెలిపారు గ్రామంలో ఉన్న శివాలయాల్లో కూడా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు రాత్రి వేళలో ప్రత్యేక భజనలు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కోటగిరి భక్తులు కట్టు సతీష్ గంగామణి, రఘువీర్, పింకీ, వడ్డే నరసింహులు లలిత, భరత్, చందు, సుజాత, సవిత , ఉదయ్, లక్ష్మి, వడ్డె రాజు, క్రమంలో ఉన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మైలారం శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో భక్తుల సందడి.



**కామారెడ్డి జిల్లా,మార్చి 8, ప్రజా జ్యోతి,**



నసురుల్లాబాద్ మండల పరిధిలోని మైలారం గ్రామ శివారులో శివరాత్రి పండుగను దృష్టిలో ఉంచుకొని గ్రామ శివ స్వాములు గ్రామ సభ్యులు, మైలారం గ్రామ ప్రజలు, గ్రామ శివారులో ఉన్న శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి ఆలయంకు రంగులమయంగా ఆలయాన్ని తీర్చిదిద్ది మార్చారు. ఆలయం పై భాగం నుండి విద్యుత్ దీపాలను శివ స్వాములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు, నసురుల్లాబాద్ మండల్ మైలారం గ్రామ శివారులో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి ఆలయానికి ఓ ప్రత్యేక కథనం ఉన్నది. మైలారం గ్రామానికి చెందిన పూర్వీకులు చెప్పిన కథనం ప్రకారం. వేములవాడలో వెలసిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి, మైలారం గ్రామానికి చెందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి పేరు చెప్పిన తర్వాతనే అక్కడ వేములవాడలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి రథం ముందుకు కదులుతుంది. అని ఇక్కడ మైలారం గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు చెప్పటం జరిగింది. నసురుల్లాబాద్ మండల మండల పరిధిలోని మైలారం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తుల పాలిట కొంగు బంగారమైన శివుని దర్శించుకోవడానికి. మండల కేంద్ర ప్రజలు భక్తజనం భారీ ఎత్తున తరలివస్తున్నారు. ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలు చాటేలా ఈ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మహా శివరాత్రి జాతర ఏర్పాట్లు నసురుల్లాబాద్ మండల్ పోలీస్ అధికారి ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో ప్రత్యేక దృష్టి నిఘా ఏర్పాట్లు సాధించనున్నారు ఇక్కడ జరిగే శివరాత్రి ఉత్సావానికి నసురుల్లాబాద్ మండల ప్రజలతోపాటు, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఒరిస్సా ప్రాంతాల నుండి శ్రీ రాజరాజేశ్వరి ఆలయానికి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుంటుంటారని మైలారం గ్రామ పెద్దలు తెలిపారు , కార్యక్రమంలో. మైలారం గ్రామం శివ స్వాములు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు ,వివిధ గ్రామాల నుంచి వచ్చిన శివ భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.